

అనుదినం.. జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నిజామాబాద్
08 పేజీలు | గురువారం 30 నవంబర్ 2023 | www.navatelangana.com

ఓట్లు గల్లంతు

- జాబితాలో లేకపోవడంతో ఓటర్ల ఆందోళన
- మరికొన్ని చోట్ల మారిన పోలింగ్ కంద్రాలు

2లో...



ప్రలోభాలు పట్టం కట్టేనా..?

- ఆర్మూర్‌లో అంతు చిక్కని ఓటరు నాడి
- 3న తేలనున్న భవితవ్యం



నియోజకవర్గం	అభ్యర్థుల సంఖ్య	పోలింగ్ కేంద్రాలు	ఓట్ల సంఖ్య
ఆర్మూర్	13	217	2,10,217
బోధన్	14	246	2,20,068
బాన్సువాడ	07	258	1,95,191
ని. అర్బన్	21	289	2,94,832
ని. రూరల్	14	293	2,53,233
బాల్కొండ	08	246	2,21,445
జుక్కల్	17	255	1,99,962
ఎల్లారెడ్డి	11	270	2,20,531
కామారెడ్డి	39	255	2,52,460
మొత్తం	144	2,329	20,67,939

ఓటుతో పోటెత్తాలి

నేడే పోలింగ్

- పోలింగ్ శాతం పెంపుపై దృష్టి
- ఇదివరకే అవగాహన కార్యక్రమాలు చేపట్టిన అధికారులు
- పోలింగ్ ఏర్పాట్లు పూర్తి చేసిన యంత్రాంగం
- కేంద్రాలకు చేరుకున్న సామగ్రి, సిబ్బంది
- బరిలో 144 మంది అభ్యర్థులు
- డిసెంబర్ 3న ఫలితాలు



రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో కీలకమైన పోలింగ్‌కు సర్వం సిద్ధమైంది. నేడు(గురువారం) ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ కొనసాగనుంది. ఇందుకోసం అధికార యంత్రాంగం సర్వం సిద్ధం చేసింది. పోలింగ్ కేంద్రాలకు అధికారులను కేటాయించిన ఎన్నికల కమిషన్.. బుధవారం పోలింగ్ కేంద్రాల వారీగా సామగ్రిని అందజేసింది. ప్రత్యేక బస్సుల్లో అధికారులు తరలివెళ్లారు. అయితే పోలింగ్ శాతం పెంపుపై ప్రధానంగా ఎన్నికల కమిషన్‌తో పాటు అభ్యర్థులు దృష్టిసారించారు. ముఖ్యంగా అర్బన్ నియోజకవర్గంతో పాటు పలు ప్రధాన పట్టణాల్లో ఈసారి పోలింగ్ శాతం పెంపు లక్ష్యంగా అధికారులు ఓటు చైతన్య కార్యక్రమాలు చేపట్టారు.

-నవతెలంగాణ, నిజామాబాద్ డెస్క్

2లో...





చెక్‌లిస్టు ప్రకారం సరిచూసుకోండి

- ప్రతి వెహికిల్‌కు జీపీఎస్ ట్రాకింగ్
- క్లోజ్‌డ్ కంటైనర్‌ల ద్వారా స్ట్రాంగ్ రూమ్‌లోకి ఈవీఎంలు
- ఉదయం 5.30 గంటలకే మాక్ పోలింగ్
- ఏర్పాటు పరిశీలించి సూచనలిచ్చిన ఎన్నికల అధికారి, కలెక్టర్ జితేశ్ వి పాటిల్

నవతెలంగాణ-కామారెడ్డి


సీసీ కెమెరా కవరేజీని పరిశీలిస్తున్న కలెక్టర్

పోలింగ్ అధికారులు ఈ.వి.ఎం. యంత్రాలను, పోలింగ్ మెటీరియల్ ను చెక్ లిస్ట్ ప్రకారం సరిచూసుకుని తమకు కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు తరలి వెళ్లాలని జిల్లా ఎన్నికల అధికారి జితేష్ వి పాటిల్ సూచించారు. బుధవారం జుక్కల్, యెల్లారెడ్డి, కామారెడ్డి నియోజక వర్గాలలోని డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను పరిశీలించి పోలింగ్ సిబ్బందికి, అధికారులకు తగు సూచనలు ఇచ్చారు. పోలింగ్ కేంద్రాలకు తరలివెళ్లి ప్రతి బస్సుకు జి.పై.ఎస్. ట్రాకింగ్ ఏర్పాటు చేశామని, తిరిగి రిసిప్షన్ కేంద్రాలకు వచ్చిన తరువాత క్లోజ్డ్ కంటైనెర్‌ల ద్వారా స్ట్రాంగ్ రూమ్ లకు జి.పి .ఎస్. ట్రాకింగ్ ద్వారా తరలిస్తామన్నారు. పోలింగ్ సిబ్బంది ఎట్టి పరిస్థితులలోను తమకు కేటాయించిన కేంద్రాలలోనే బస చేయాలని

మిగతా 2లో...

15 నిమిషాల్లోనే అల్లకల్లోలం

- వడగండ్ల వానతో తీవ్ర నష్టం
- ఈదురుగాలు ధాటికి విరిగిపడ్డ చెట్లు, స్తంభాలు
- కరెంట్ లేక రాత్రంతా చిమ్మచీకటి

నవతెలంగాణ-కంఠేశ్వర్


విరిగిపడ్డ స్తంభాలు

7లో...

జిల్లా కేంద్రంలో మంగళవారం సాయంత్రం వేళ సుమారు 15 నిమిషాల పాటు కురిసిన భారీ వర్షం తీవ్ర అల్లకల్లోలం రేపింది. వడగండ్లకు తోడు ఈదురుగాలు ధాటికి చెట్లు, కరెంట్ స్తంభాలు విరిగి పడ్డాయి. జిల్లా కేంద్రంలోని లోని పలు ప్రధాన రహదారులపై చెట్లు విరిగి పడగా, పలు నివాసపు ఇళ్ళు, పురిగుడిసేలు నేలమట్టం అయ్యాయి. పట్టణ ప్రాంతాల్లో ఇల్లపై రేకుల షెడ్లలపై ఉన్న రేకులు, హెరీల్డింగ్స్, ఇతర అన్ని రకాలుగా తీవ్ర నష్టం వాటిల్లింది. చెట్లు విద్యుత్ వైర్‌లపై పడటంతో స్తంబాలు వంగి, వైర్‌లు తెగిపడ్డాయి. దీంతో విద్యుత్‌శాఖ అధికారులు రాత్రంతా శ్రమించారు. కాగా రాత్రి వేళ కరెంట్ సరఫరా నిలిచిపోయింది. 56.6 మిల్లీమీటర్ల వర్షం కురిసినట్లు వాతావరణ శాఖ అధికారులు తెలిపారు.

ఓట్లు గల్లంతు

● జాబితాలో లేకపోవడంతో ఓటర్ల ఆందోళన

నవతెలంగాణ-బిచ్కుంద

అసెంబ్లీ ఎన్నికల్లో తమ ఓటు హక్కును సద్వి నియోగం చేసుకుం దామని ఎంతో ఆశతో ఉన్న ఓటర్లకు కొందరు ఓటర్ల పేర్లు కొత్త ఓటర్ల జాబితాలో గల్లంతయ్యాయని ఓటర్లు ఆందోళన చెందుతున్నారు. గత ఎన్నికల్లో ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్న ఓటర్లు ఈ సారి ఓటర్ జాబితాలో కొందరు ఓటర్ల పేర్లు లేకపోవడంతో ఓటు హక్కును కోల్పోతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారుల అలసత్వం నిర్లక్ష్యం వల్ల ఓటర్ జాబితాలో పేర్లు లేకపోవడం చాలా బాధాకరమని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును కోల్పోతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలంలో వందల మంది ఓటరు జాబితాలో ఓట్లు గల్లంతు అయ్యాయని ఈసారి ఓటు హక్కును కోల్పోవాల్సి వస్తుందని గత ఎన్నికల్లో తమ పేర్లు ఉన్నప్పటికీ ఈ ఎన్నికల్లో తమ పేర్లను జాబితా నుంచి ఎందుకు తొలగించారని బిఎల్ఓ లను సంబంధిత అధికారులను ఓటర్లు నిలదీస్తున్నారు. ఓటరు స్లిప్పులు అందనివారు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అధికారులు సూచించారు. పోలింగ్ బూత్ వద్ద బిఎల్వోలు అందుబాటులో ఉంటారని ఓటర్లు వారి వద్ద వెళ్లి జాబితాలో తమ పేరు చూసుకొని తమ ఓటు హక్కును సద్వియం చేసుకోవాలని అధికారులు సూచించారు.

ఎన్నికల సామగ్రి పంపిణీ పరిశీలన


మాట్లాడుతున్న కలెక్టర్

నవతెలంగాణ-మద్నూర్

ఎన్నికల సామగ్రి పంపిణీ ఏర్పాట్లను జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ జితేశ్ వి పాటిల్ బుధవారం పరిశీలిం చారు. మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలను సందర్శించి పరిశీలించారు. సామాగ్రి పంపిణీ పట్ల ఎన్నికల నిర్వహణ పట్ల పకడ్బందీ చర్యలు చేపట్టాలని ఎన్నికల రిటర్నింగ్ అధికారి మను చౌదరికి అలాగే అసిస్టెంట్ రిటర్నింగ్ ఎన్నికల అధికారి ఎండి ముజీబ్‌కు సూచించారు.

నిల్వ ఉంచిన మద్యం పట్టివేత


మద్యం పట్టుకున్న అధికారులు

నవతెలంగాణ-బిచ్కుంద

బిచ్కుంద మండల కేంద్రంలోని బస్టాండ్ ప్రాంతంలో ఎల్లమ్మ వైన్స్ పక్కన గల పర్మిట్ రూంలో వైన్స్ యజమాని అక్రమంగా నిలువచేసిన మద్యాన్ని బిచ్కుంద ఎక్సైజ్ అధికారులు బుధవారం పట్టుకొని కేసు నమోదు చేశారు. ఎక్సైజ్ సిఐ సత్యనారాయణ తెలిపిన వివరాల ప్రకారం పట్టుకున్న మద్యం విస్కీ 181.8 లీటర్లు, బీర్ 52.6 లీటర్లు వీటి విలువ 2,52,580 రూపాయలు ఉంటుందని ఎల్లమ్మ వైన్స్ పైన కేసు నమోదు చేసి పట్టుకున్న మద్యాన్ని సీజ్ చేసి ఎక్సైజ్ కార్యాలయానికి తరలించినట్టు తెలిపారు. ఎవరైనా అక్రమంగా మద్యం నిలువలు చేసిన విక్రయించిన వారిపై కఠిన చర్యలు తప్పవని, అక్రమ మద్యం నిలువలు, విక్రయాలు చేస్తున్న సమాచారం ప్రజలు ఎక్సైజ్ అధికారులకు సమాచారం అందించాలని వారి పేర్లు గోప్యంగా ఉంచుతామని తెలిపారు. ఆయన వెంట ఎస్సై అభిషేక్, హెడ్ కానిస్టేబుళ్లు ఎల్లయ్య, పెంటయ్య, కానిస్టేబుళ్లు నవీన్ రెడ్డి, శ్రీధర్, స్వరూప, ప్రేమలత, అనిత, వనిత ఎక్సైజ్ సిబ్బంది ఉన్నారు.

పోలింగ్ కేంద్రానికి చేరుకున్న సిబ్బంది

నవతెలంగాణ- రామారెడ్డి


చేరుకున్న అధికారులు

మండలంలోని ఆయా గ్రామాల్లో గల పోలింగ్ కేంద్రాలకు పోలింగ్ సిబ్బంది బుధవారం పోలింగ్ సామాగ్రితో చేరుకున్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో పోలీస్ సిబ్బందిని కట్టుదిట్టంగా ఏర్పాటు చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, సజావుగా పోలింగ్ జరిగేందుకు పోలీసు బందోబస్తును ఏర్పాటుచేసి, ఉన్నతాధికారులు పర్యవేక్షిస్తున్నారు.

ఓటుతో పోటెత్తాలి

● నేడు పోలింగ్

నవతెలంగాణ-నిజామాబాద్ డెస్క్

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 9 నియోజకవర్గాల్లో పోలింగ్‌కు ఏర్పాట్లు పూర్తయ్యాయి. 9 నియోజకవర్గాల్లో మొత్తం 144 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు. కామారెడ్డిలో అత్యధికంగా 39 మంది పోటీలో నిలవగా, బాన్సువాడలో అత్యల్పంగా ఏడుగురు బరిలో నిలిచారు. కాగా ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 20,67,939 మంది ఓటర్లుండగా.. వీరిలో మహిళలవి 10,79,383 ఓట్లు ఉన్నాయి.

పట్టణ కేంద్రాల్లో ఓట్ల శాతం పెరిగేనా..?

ఓట్ల శాతం పెంచేందుకు అటు అధికార యంత్రాంగంతో పాటు అభ్యర్థులు సైతం కృషి చేస్తున్నారు. గత 2018 అసెంబ్లీ ఎన్నికల్లో నిజామాబాద్ అర్బన్‌లో అత్యంత తక్కువగా 62.67 శాతం ఓట్లు పోలవగా.. అత్యధికంగా ఎల్లారెడ్డిలో 86.33 శాతం నమోదు అయింది. ఈసారి ప్రతి నియోజకవర్గంలో పోలింగ్ శాతం పెంచేందుకు ఎన్నికల యంత్రాంగం ప్రత్యేక కృషి చేస్తుంది. ఓటు హక్కు ఆవశ్యకతపై ఎప్పటికప్పుడు చైతన్యవంతం చేసేలా కార్యక్రమాలు చేపడుతూ ప్రధాన కూడళ్ల వద్ద ఓటు హక్కు ప్రాముఖ్యత తెలిసేలా బ్యానర్‌లు కడుతూ, ఫ్లెక్సీలు పెడుతూ ప్రచారం చేపడుతున్నారు.


పోలింగ్ కేంద్రాలకు తరలుతున్న సిబ్బంది

కేంద్రాలకు తరలిన సామగ్రి, అధికారులు

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 9 నియోజకవర్గాలకు గాను మొత్తం 2329 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయి. నిజామాబాద్, కామారెడ్డి జిల్లా కేంద్రంలో పోలింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్ పూర్తి చేసిన అధికారులు.. తాజాగా బుధవారం పోలింగ్ సమగ్రిని అందజేశారు. పోలింగ్ సామగ్రితో సిబ్బంది అధికారులు.. వారి వారికి కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు తరలివెళ్లారు. ఇరు జిల్లా కేంద్రాల నుంచి పోలింగ్ కేంద్రాల వరకు ప్రత్యేక బస్సులను, ఇతర వాహనాలను అధికారులు సమకూర్చారు. బుధవారం సాయంత్రం వరకు సిబ్బంది, సామగ్రి తమకు కేటాయించిన కేంద్రాలు తరలివెళ్లారు. ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ ప్రక్రియ కొనసాగనుంది.

ప్రత్యేక బందోబస్తు

పోలింగ్ కేంద్రాల వద్ద పోలీస్ యంత్రాంగం ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేసింది. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించిన పోలీస్ శాఖ.. అందుకు అనుగుణంగా అదనపు బలగాలను మోహరించింది. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా బందోబస్తు చర్యలు చేపడుతున్నట్లు నిజామాబాద్ సీపీ కల్మేశ్వర్ పేర్కొన్నారు.

చెక్‌లిస్టు ప్రకారం సరిచూసుకోండి

-మొదటిపేజీ తరువాయి


కౌంటింగ్ కేంద్రం వద్ద సూచనలిస్తున్న కలెక్టర్

ఓటు గోప్యతకనుగుణంగా పోలింగ్ కేంద్రంలో కంపార్ట్మెంట్, సిబంది, ఏజెంట్లు కూర్చునే విధంగా సిట్టింగ్ ఏర్పాటు చేసుకొని అవసరమైన ఫారాలను సిద్ధం చేసుకొని ఉదయం 5. 30 గంటలకు పోలింగ్ ఏజెంట్ల సమక్షంలో మాక్ పోలింగ్ నిర్వహించి క్లియర్ చేయాలని సూచించారు. అనంతరం కలెక్టరేట్‌లోని కంట్రోల్ రూమ్‌ను సందర్శించి ఈ రెండు రోజులు అత్యంత కీలకమని ఎలక్ట్రానిక్ మీడియా, సామాజిక మాధ్యమాలలో వచ్చే వార్తలను నిశితంగా పరిశీలిస్తు ఓటింగ్ సరళికి సంబంధించి పుకార్లు, అసత్య వార్తలు ప్రసారమవుతుంటే వెంటనే సంబంధిత అధికారులకు తెలుపుతూ వాటి నిలుపుదలకు చర్యలు తీసుకోవాలన్నారు. పోలింగ్‌కు సంబంధించి ఓటింగ్ సరళిని వెబ్ కాస్టింగ్ ద్వారా పరిశీలిస్తూ ఎటువంటి చిన్న సంఘటన దృష్టికి వచ్చినా వెంటనే తెలపాలన్నారు. అనంతరం కౌంటింగ్ కేంద్రాలను సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు.

ఈసారి ప్రతి టేబుల్ దగ్గర ఓట్ల లెక్కింపును సి.సి.కెమెరాల ద్వారా పర్యవేక్షిస్తున్నామని, కౌంటింగ్ హాల్ లో రౌండ్ వారీగా ఫలితాలను రిటర్నింగ్ అధికారి ప్రకటించేలా చూడాలని, పోలింగ్ ఏజెంట్లకు తగు వసతులు కల్పించాలన్నారు. స్ట్రాంగ్ రూమ్‌లో, కౌంటింగ్ హాల్ లో నిరంతరాయంగా విద్యుత్ సరఫరా ఉండేలా చూడవలసినదిగా విద్యుత్తు అధికారులకు సూచించారు. ప్రతి నియోజకవర్గానికి సంబంధించి రౌండ్ వారీగా ఫలితాలను ఎప్పటికప్పుడు ఇక్కడ ఏర్పాటు చేసున్న మీడియా కేంద్రంలో పాత్రికేయులకు అందించేలా చూడాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమాలలో రిటర్నింగ్ అధికారులు మను చౌదరి, చంద్రమోహన్ మన్నె ప్రభాకర్, శ్రీనివాస్ రెడ్డి, నోడల్ అధికారులు సింహ రావు, దయానంద్, సతీష్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

86 కేసులు నమోదు

● 50మంది అరెస్టు

నవతెలంగాణ-కంఠేశ్వర్

ఎలక్షన్ కోడ్ అమలులో వచ్చుగా అక్టోబర్ 9వ తేదీ నుండి నవంబర్ 28 వరకు ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం నిజామాబాద్, కామారెడ్డి జిల్లాలలో ముమ్మరంగా తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలలో మొత్తం 86 కేసులు నమోదు చేయగా, 50 మందిని అరెస్టు చేసినట్టు అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ ఎక్సైజ్ నిజామాబాద్ ఆర్.కిషన్ బుధవారం ప్రకటన విడుదల చేశారు. ఇప్పటి వరకు మొత్తం 12,713 లీటర్ల లిక్కర్ సీజ్ చేసినట్టు తెలిపారు. 280 నల్ల బెల్లం, 120 కిలోల పటిక, 17 కిలోల ఎండు గంజాయి, ధ్వంసం చేసిన గంజాయి మొక్కలు 94, 6.5 కిలోల ఆల్పాజోలం, మొత్తం 19 వాహనాలను సీజ్ చేయడం జరిగిందని మొత్తం సీజ్ చేసిన వాటి విలువ సుమారు 1,04,39,242 ఉంటుందని ఎక్సైజ్ పోలీసులు తెలియజేశారు. ఎక్సైజ్ అసిస్టెంట్ ఎన్ఫోర్స్మెంట్ కమిషనర్ కిషన్ ఆదేశాల మేరకు ఎస్ఐ స్వప్న, ఎస్సై వెంకటేష్, రామ్ కుమార్ సిబ్బంది తదితరులు కేసు నమోదులో పాల్గొన్నారు.

ఆదమరిస్తే అంతే?


ప్రమాదకరంగా మారిన కల్వర్టు

నవతెలంగాణ-సదాశివనగర్

మండలంలోని పద్మాజివాడి చౌరస్తాలోపై ఓటరు బ్రిడ్జ్ పనులు ప్రారంభించారు. రోడ్డుకు ఇరువైపులా రోడ్లను ఏర్పాటు చేశారు. కామారెడ్డి నుండి నిజామాబాద్ వైపు దిక్కు కల్వర్టు ఎత్తు తక్కువగా నిర్మించారు. ఆ కల్వర్టు వద్ద మట్టి కూడా పోయలేదు. ఆసం పూర్ణంగా వదిలి వేశారు. మరికొంతమంది ద్విచక్ర వాహనదారులు వాహనాలకు ఎదురుగా వస్తున్నారు. ఈ పరిసర ప్రాంత ప్రజలు కల్వర్టును ఎత్తుగా నిర్మాణం చేసి మట్టి పోయలని కోరుతున్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు



నవతెలంగాణ-బిచ్కుంద

బిచ్కుంద మండల కేంద్రంలోని ఎస్‌బీఐ బ్యాంక్ ఎదుట మంగళవారం రాత్రి ఎదురెదురుగా వస్తున్న రెండు బైకులు ఢీకొనడంతో ఎల్లారెడ్డి గ్రామానికి చెందిన వెంకటరమణ, బిచ్కుంద గ్రామానికి చెందిన హనుమంత్ గాయపడ్డారు. ఆ సమయంలో వర్షం పడుతుండడం విద్యుత్ సరఫరా లేకపోవడంతో ఈ ప్రమాదం జరిగింది. వెంటనే స్థానికులు గమనించి 108కి సమాచారం అందించి గాయపడిన వారిని చికిత్స నిమిత్తం బిచ్కుంద ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

పోలింగ్ కేంద్రాల వద్ద పోలీస్ బందోబస్తు ఏర్పాటు : ఎస్ఐ భూపల్లి విక్రమ్

నవతెలంగాణ-ఎడపల్లి

ఎడపల్లి మండలంలో నేడు (గురువారం). జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా మండలంలోని 36 పోలింగ్ కేంద్రాల వద్ద పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేసినట్లు ఎస్సై భూపల్లీ విక్రమ్ తెలిపారు. కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా 144 సెక్షన్ అమల్లో ఉందని అన్నారు. ఎన్నికల కోడ్ ధిక్కరిస్తే చర్యలు తప్పనవి తెలిపారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగే విధంగా ప్రజాప్రతినిధులు నాయకులు యువకులు గ్రామస్తులు పోలీస్ అధికారులకు, సిబ్బందికి సహకరించాలని ఆయన కోరారు. ఉదయం ఏడు గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు పోలింగ్ జరగనున్నట్లు ఆయన పేర్కొన్నారు.

ఎడపల్లి మండలంలో 29,357 ఓటర్లు

నవతెలంగాణ-ఎడపల్లి

మండలంలోని 17 గ్రామ పంచాయతీ పరిధిలో 29, 357 మంది ఓటర్లు ఉన్నట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి రాజా గౌడ్, తహసిల్దార్ మోతి సింగ్ తెలిపారు. ఇందులో పురుషులు 13, 7 84 మంది ఉండగా స్త్రీలు 15,572 మంది ఉన్నారు. ఓటు హక్కు కలిగి ఉన్న ప్రతి ఒక్కరూ నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఎన్నికల అధికారులు ప్రజలను కోరారు. ఎన్నికల అధికారులకు, పోలీసులకు, ప్రజాప్రతినిధులు, నాయకులు గ్రామస్తులు సహకరించాలని అధికారులు తెలిపారు.

ఈదురు గాలులకు విరిగిన చెట్లు

అవస్థలు పడ్డ ప్రజలు



కూలిపోయిన వృక్షం

నవతెలంగాణ-ఎడపల్లి

మండలంలో మంగళవారం రాత్రి 7 గంటల నుండి ఈదురుగాలులతో కూడిన భారీ వర్షం కురియడంతో పల్లె ప్రాంతంలోని ప్రధాన రహదారుల పక్కన ఉన్న చెట్లు విరిగి రోడ్డుపై పడ్డాయి. అటవీ ప్రాంతంతోపాటు పంట పొలాల్లో ఉన్న విద్యుత్ స్తంభాలు సైతం విరిగిపడిపోయాయని గ్రామస్తులు తెలిపారు. ఎడపల్లి నుండి వెళ్లే ప్రధాన రహదారి ఇరువైపులా చెట్లు విరిగిపడడంతో రాకపోకలు జరిపే వాహనదారులకు ఇబ్బందులు తప్పలేదు. పలు గ్రామాల్లో నిన్న రాత్రి కురిసిన వర్షానికి విద్యుత్ అంతరాయం ఏర్పడి కొన్ని గంటలపాటు విద్యుత్ సరఫరాలో అంతరాయంతో సామాన్య జనం అవస్థలు పడ్డారు.

ప్రలోభాలు పట్టం కట్టేనా..?

- ఆర్మూర్‌లో అంతు చిక్కని ఓటరు నాడి
- 3న తేలనున్న భవితవ్యం

నవతెలంగాణ-ఆర్మూర్



50 శాతం ఉన్న యువతీ, యువకులు, నిరుద్యోగులు అభ్యర్థుల గెలుపు ఓటముల్లో కీలక పాత్ర పోషించనున్నారు. ఈ దఫా అసెంబ్లీ ఎన్నికల్లో ఆర్మూర్ నియోజకవర్గంలో ప్రధాన పార్టీలనుంచి ముగ్గురు బలమైన అభ్యర్థులను బరిలో ఉంచడంతో ముగ్గురి మధ్య నువ్వా.. నేనా అన్నట్లు త్రిముఖ పోటీ నెలకొంది. ఈసారి అసెంబ్లీ ఎన్నికల కోసం నిర్వహించిన ప్రచారాల్లో ప్రధాన ప్రతిపక్ష పార్టీలు స్థానికత అంశాన్ని జనంలోకి విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. లోకల్ అయిన తమను ఎమ్మెల్యేలుగా గెలిపించాలని ప్రచారం చేశారు. ఏది ఏమైనా చురుకైన రాజకీయ చైతన్యం కలిగిన ఆర్మూర్ నియోజకవర్గ ఓటరు నాడి ఓ పట్టాన అంతు చిక్కలేదు. గురువారం జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో నియోజకవర్గ ప్రజలు ఏ పార్టీ అభ్యర్థికి ఓట్లేసి గెలిపిస్తారో చూడాల్సి ఉంది. ఏది ఏమైనా వచ్చే నెల మూడున నియోజకవర్గ ప్రజల తీర్పు ఏ పార్టీ అభ్యర్థికి పట్టం కట్ట నున్నారో ఓటరు నాడి ఫలితాల అనంతరం తెలియనుంది.

బాల్కొండలో నియోజకవర్గంలో సైతం...

జిల్లాలోని బాల్కొండ అసెంబ్లీ నియోజకవర్గంలో సైతం మూడు ప్రధాన పార్టీల అభ్యర్థుల మధ్య నువ్వా.. నేనా.. అన్నట్లు త్రిముఖ పోటీ నెలకొంది. బాల్కొండ నియోజకవర్గంలో 2,21,445 మంది ఓటర్లు ఉండగా 1,02,387 మంది పురుష ఓటర్లు కాగా, 1,19,056 మంది మహిళా ఓటర్లు, ఇద్దరు ఇతర ఓటర్లు ఉన్నారు. బాల్కొండ నియోజకవర్గంలో సైతం మూడు ప్రధాన పార్టీల అభ్యర్థుల మధ్య నువ్వా.. నేనా.. అన్నట్లు గత రెండు నెలల నుంచి ప్రచారపర్వం కొనసాగింది. ప్రజలు ఏం అభ్యర్థికి పట్టం కట్టనున్నారనే చర్చ తీవ్రంగా జరుగుతుంది. ఏది ఏమైనా వచ్చే నెల మూడో తేదీన ఏ అభ్యర్థికి బాల్కొండ ప్రజలు పట్టం కట్టారనే విషయం తెలియనుంది.

ప్రలోభాల పర్వం పట్టం కట్టేనా..?

సుమారు రెండు నెలల ఎన్నికల ప్రచార ఘట్టం ముగిసి పోలింగ్ దశకు చేరుకుంది. జిల్లాలోని ఆర్మూర్, బాల్కొండ నియోజకవర్గాల్లో ప్రధాన పార్టీల తరపున పోటీ చేసిన అభ్యర్థులు ప్రచార ఘట్టం ముగియడంతో ప్రలోభాల పర్వానికి తెరలేపినట్లు జోరుగా చర్చ జరుగుతుంది. రెండు నెలలుగా ప్రజలకు తామెంటో వివరించడానికి గ్రామ గ్రామాన విస్తృతంగా తిరిగి చెప్పుకున్న ప్రధాన పార్టీల అభ్యర్థులు ప్రచార ఘట్టం ముగియడంతో ఎలాగైనా ఎమ్మెల్యే పదవులను అందు కోవాలన్న ఉద్దేశంతో బుధవారం సాయంత్రం నుంచి ప్రలోభాల పర్వానికి అభ్యర్థులు తెర లేపారు. ఎన్నికల్లో నామినేషన్ పర్వం, ప్రచార పర్వాలు ముగియడంతో ప్రధానమైన పోల్ మేనేజ్మెంట్ ప్రక్రియ గురువారం జరగనుంది. దీంతో తమకే అనుకూలంగా ఓట్లు వేయించుకునేందుకు ప్రజలకు ప్రధాన పార్టీల అభ్యర్థులు ప్రలోభాలకు గురి చేస్తున్నారు. బంగారం, చీరలు, ఎలక్ట్రిక్ కుక్కర్లు, మాంసం, మద్యం, నగదు పంచడంలో అభ్యర్థులు నువ్వా నేనా అన్నట్లు పోటీ పడుతుండటంపై ఆర్మూర్, బాల్కొండలో విస్తృతంగా చర్చ జరుగుతుంది. ప్రచార పర్వం ముగియడంతో ఓటర్లను ప్రలోభాలకు గురిచేసి పట్టం కట్టించుకోవాలనే ప్రధాన పార్టీల అభ్యర్థుల ప్రయత్నాలకు ఓటర్లు ఎలాంటి తీర్పు ఇవ్వబోతున్నారనే విషయం వచ్చే నెల 3 న వెలువడే ఫలితాలతో తేటతెల్లం కానుంది.

భూపతిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి

- కాంగ్రెస్ నాయకుల పిలుపు

నవతెలంగాణ-డిచ్‌పల్లి

రూరల్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి మచ్చలేని నాయకులని, డాక్టర్ వృత్తిలో ఉన్నప్పుడు అయన దగ్గరకు పేదలు, నిరుపేదలు వచ్చి చికిత్సలు చేయించుకునే వారని, ఎవరికి ఇబ్బందులకు గురి చేసి వారి వద్ద డబ్బులు సంపాదించలేదని, అలాంటి మచ్చ అవినీతి ఎరుగని నాయకుడిని నేడు జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో నిజామాబాద్ రూరల్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజలకు, యువకులకు, మహిళలకు పిలుపు నిచ్చారు. బుధవారం ఇందల్ వాయి మండల కేంద్రంలో వారు మాట్లాడుతూ రూరల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డిని అందరు కలిసి కట్టుగా పనిచేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మోత్కురి నవీన్ గౌడ్, డిసిసిబి డైరెక్టర్ కొరట్ పల్లి అనంద్ వేర్వేరుగా మాట్లాడుతూ తెలిపారు. ప్రజలు మార్పును కోరుకుంటున్నారని వారన్నారు. గత ఎన్నికల సమయంలో ఎన్నో హామీలు ఇచ్చినా ముఖ్యమంత్రి కేసీఆర్ ఆ హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలం చెందారని, రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు మార్పును కోరుకుంటున్నారని దానిలో భాగంగానే కాంగ్రెస్ పార్టీ విజయ దుందుభి మోగించి అదికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తంచేశారు. రూరల్ నియోజకవర్గమే కాకుండా ఉమ్మడి జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో ఉన్న అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీలను తప్పకుండా అమలు చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఎక్కడ చూసినా ప్రజల నుండి అనూహ్య స్పందన వస్తుందని వారన్నారు. నియోజకవర్గంలో ఉన్న మహిళలు ప్రజలు కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ భూపతిరెడ్డి నిర్వహించిన ప్రచార సభల్లో భారీ ఎత్తున పాల్గొనడం గెలుపునకు సంకేతం అని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రకటించిన ప్రతి హామీని అమలు చేస్తుందనే విశ్వాసం ప్రతి ఒక్కరిలో ఉందన్నారు. ప్రజలను భయభ్రాంతులకు గురిచేసిన, ప్రలోభాలు పెట్టిన మార్పు తథ్యమని వారు పేర్కొన్నారు. ప్రతి గ్రామంలో ఉన్న కార్యకర్తలు సైనికుల్లా పనిచేసి ప్రజలను పోలింగ్ కేంద్రాలకు తీసుకుని వచ్చే విధంగా చూడాలని పిలుపునిచ్చారు.

బోధన్‌లో బహుజన సమాజ్ పార్టీ పాగా వేసేనా.?

- రాజ్యాంగమే మేనిఫెస్టోగా ప్రజల్లోకి
- పేదలు, వృద్ధులు, కూలీల సమస్యలు
- తెలుసుకుంటూ ప్రచారం

నవతెలంగాణ-బోధన్

బోధన్ అసెంబ్లీ ఎన్నికలలో బహుజన సమాజ్ పార్టీ (బిఎస్పీ) గెలుపు దిశగా ముందుకు సాగుతుంది. డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగమే తన మేనిఫెస్టోగా ప్రజల్లోకి వెళ్లిన బహుజన సమాజ్ పార్టీ ఇప్పటికే బోధన్ నియోజకవర్గంలో ప్రజల మద్దతు కూడగట్టుకుంది. మహనీయులు కాన్షిరాం, మహాత్మా జ్యోతిబా పూలే, అంబేద్కర్ ఆశయాల సాధనకు బహుజన్ సమజ్ పార్టీ అధినేత్రి కుమారి మాయావతి, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తెలంగాణలో మొదటిసారిగా 119 నియోజకవర్గాల్లో పార్టీ అభ్యర్థులను బరిలో నిలిపారు. బోధన్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా రాజకీయ పరిజ్ఞానం కలిగిన ముమ్మలనేని అమర్‌నాథ్ బాబును ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలో నిలిపారు. దాంతో బోధన్‌లో జాతీయ పార్టీలైన బిజెపి, కాంగ్రెస్, ప్రాంతీయ పార్టీ బీఆర్ఎస్ కు దీటుగా ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించి తన సత్తా చాటారు. నియోజకవర్గంలోని ఎడపల్లి, రెంజల్, బోధన్, సాలుర మండలాల్లో అమర్‌నాథ్ బాబు పార్టీ కార్యకర్తలను, నాయకులు సమీకరించి ప్రచారం నిర్వహించారు.

ఆకట్టుకున్న అమర్‌నాథ్ బాబు ప్రచారం...

ఎన్నికల ప్రచారం సందర్భంగా బీఎస్పీ అభ్యర్థి అమర్‌నాథ్ బాబు తన ప్రచారాన్ని వినూత్నంగా నిర్వహించారు. నిరుపేద కుటుంబాలకు దగ్గరవుతూ వారి సమస్యలను, సాధక బాధకాలను ఆలకించారు. పంట పొలాలలో పనిచేస్తున్న కూలీల వద్దకు వెళ్లి వారి సమస్యలను తెలుసుకున్నారు. వృద్ధులతో మాట్లాడుతూ ఓపికతో వారు చెప్పే విషయాలను, సమస్యలను విన్నారు. అలాగే చిరు కార్మికులు, యువకులను కలుస్తూ తన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. దాంతో ఆయన బహుజనులైన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీల ఓటర్లను ఆకట్టుకుని తన విజయానికి బాట వేశారు. రాజకీయాలలో 40 సంవత్సరాల సుదీర్ఘ అనుభవం ఉన్న అమర్‌నాథ్ బాబు తొలిసారి ఎమ్మెల్యేగా పోటీ చేస్తూ ప్రచారం నిర్వహించడంతో ఆయన పరిచయస్తులు ఆయనను సాదరంగా ఆహ్వానించారు. బోధన్ నియోజకవర్గంలో సుమారు దళితుల ఓట్లు 40 వేలకు పైగా ఉన్నాయి. ఇప్పటికే గ్రామాల్లో బీఎస్పీకి ఆదరణ పెరగడంతో దళితులు ఓట్లతోపాటు బీసీ, ఎస్టీ, మైనార్టీ వర్గాల ఓట్లు బీఎస్పీ వైపే మొగ్గు చూపుతున్నారు. దాంతో నామమాత్రంగా మెజార్టీ వచ్చిన బహుజన సమాజ్ పార్టీ అభ్యర్థి అమర్ నాథ్ బాబు విజయం తథ్యం అంటున్నారు బహుజన ఓటర్లు. నియోజకవర్గ సమస్యలపై సంపూర్ణ అవగాహన కలిగిన అమర్ నాథ్ బాబును గెలిపించాలని బిఎస్పి జిల్లా ఇన్‌ఛార్జి గైని గంగాధర్, అసెంబ్లీ ఇంచార్జ్ సింగడి పాండు, రాష్ట్ర నాయకురాలు అర్చన కోరుతున్నారు.

ఎన్నికల విధులకు

తరలిన సిబ్బంది

నవతెలంగాణ-బోధన్

గురువారం జరగనున్న పోలింగ్ సందర్భంగా ఎన్నికల విధులకు కేటాయించిన ఉద్యోగులను బుధవారం బోధన్ పట్టణంలోని విజయ మేరీ హైస్కూల్ వద్ద ఎన్నికల రిటర్నింగ్ అధికారి రాజాగౌడ్ సిబ్బందికి కావాల్సిన సామాగ్రి, ఈవీఎంలను అందించి వారు విధులు నిర్వహించ వలసిన ప్రాంతానికి పంపించారు. దాంతో ఉద్యోగులు వారి సామాగ్రిని తీసుకుని వారికి కేటాయించిన ప్రాంతానికి వాహనాల్లో తరలి వెళ్లారు. దాంతో ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రం ఉద్యోగులతో సందడిగా మారింది.



గల్లీల్లో పైసల లొల్లి

● డబ్బులు అందడం లేదంటు స్థానికుల్లో గొడవ ● పోలీసులకు ఫిర్యాదుల వెల్లువ

నవతెలంగాణ-కంఠేశ్వర్

ఎన్నికల నేపథ్యంలో నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని గల్లిగల్లిలో పైసల లొల్లి మొదలైంది. మంగళవారం సాయంత్రం ఐదు గంటలకు ప్రచారం ముగిశాక ప్రధాన పార్టీలు గల్లీ గల్లీలలో పైసలు పంచే కార్యక్రమాన్ని మొదలుపెట్టాయి. తమ కార్యకర్తలకు, పార్టీ సభ్యులకు డబ్బులు పంచే కార్యక్రమంలో భాగంగా గల్లీల్లో ఒక ఇంటికి వెళ్లి ఇవ్వడం మరో ఇంటికి వెళ్లకుండా వెళ్లిపోతుండటంతో ప్రజలు ఆయా పార్టీలపై తిట్ల వర్షం కురిపిస్తున్నారు.

తమకు అవసరం ఉన్నప్పుడు ప్రధాన పార్టీలు ర్యాలీలకు బహిరంగ సభలకు తీసుకు వెళ్తూ 200 నుంచి 500 వరకు ఇచ్చారు. ఇప్పుడు గల్లీలలో ఓటుకు వెయ్యి నుంచి 5000 వరకు పంచుతున్నారని తెలియడంతో స్థానికంగా ఉన్న ప్రజలు తమకు కూడా డబ్బులు వస్తాయని పంచే వారి దగ్గరికి వెళ్తే మీరు మా పార్టీ కాదు కదా మేము ఎందుకు ఇవ్వాలి అంటూ వెనక్కి పంపిస్తున్నట్టు సమాచారం.

ఆ ప్రజలే పోలీసులకు ఫోన్లు చేసి ఫిర్యాదు చేయడంతో పోలీసులు వస్తున్నారని సమాచారం అందుకున్న పార్టీ కార్యకర్తలు వెంటనే గల్లీల నుంచి మాయమయ్యారు. బుధవారం ఉదయం 4,5 గంటల నుంచే డబ్బులు పంచే కార్యక్రమాన్ని మొదలుపెట్టారు. అపార్ట్‌మెంట్లు, కుల సంఘాల వారికి సుమారు 15 వేల చొప్పున అందజేస్తూ మద్యాన్ని సైతం పంచిపెట్టారు. పెద్ద పెద్ద వారిని గుర్తించి మరి వారి ఇంటికి వెళ్లి డబ్బులను పంపిణీ చేశారు. చిన్న చిన్న గల్లీలను ఎందుకు పట్టించుకోవడంలేదని ప్రస్తుతం



పోటీలో ఉన్న అభ్యర్థులను డబ్బులు రాని కొంతమంది ప్రజలు నిలదీస్తున్నారు. మేము ఎందుకు ఓటు వేయాలి మేము ఓటు వేయమని అంటున్నారు. ఇలా డబ్బులు పంచి ఓట్లు వేయించుకుంటే నిజాయితీపరులను ఎలా ఎన్నుకునేది అని నిజామాబాద్ నగరంలోని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

విధుల్లో గందరగోళానికి గురికావొద్దు

● డిస్ట్రిబ్యూషన్ సెంటర్లను సందర్శించిన కలెక్టర్

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

రాష్ట్ర శాసనసభ ఎన్నికల పోలింగ్ నిర్వహణ కోసం సిబ్బందికి ఎన్నికల సామాగ్రి పంపిణీ నిమిత్తం ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్లను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు బుధవారం సందర్శించారు. ఆర్మూర్ నియోజకవర్గానికి సంబంధించి పిప్రి రోడ్డులోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌తో పాటు, బాల్కొండ సెగ్మెంట్‌కు సంబంధించి భీంగల్‌లోని ప్రభుత్వ జూనియర్ కాలేజీలో చేపడుతున్న ఎన్నికల సామాగ్రి పంపిణీ తీరును కలెక్టర్ ఎన్నికల సాధారణ పరిశీలకులు ఎం.సుబ్రాచక్రవర్తితో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలలో అందుబాటులో ఉన్న సదుపాయాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. తాగునీటి వసతి, వైద్య శిబిరం, అల్పాహారం, భోజన వసతి, షామియానాలు ఇతర అన్ని వసతులు ఏర్పాటు చేయగా, పీఓ, ఏపీఓ, ఓపీఓలతో కూడిన బృందాలన్నీ హాజరయ్యారా లేదా అని కలెక్టర్ ఆరా తీశారు. ఈవీఎంల పనితీరును ప్రయోగాత్మకంగా వివరిస్తున్న తీరును గమనించారు. ఎలాంటి లోటుపాట్లు, గందరగోళానికి తావులేకుండా సిబ్బందికి పోలింగ్ సామాగ్రిని పక్కాగా అందించాలని కోరారు. ఎలాంటి ఇబ్బందులు తలెత్తినా తమ దృష్టికి తేవాలని ఆర్‌ఓలకు సూచించారు. కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ చిత్రామిశ్రా, ఆర్మూర్ ఆర్డీఓ వినోద్ కుమార్ తదితరులు ఉన్నారు.



డిస్ట్రిబ్యూషన్ సెంటర్లను పరిశీలిస్తున్న కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు

పోలింగ్ కేంద్రాల పరిశీలన..

కాగా, బాల్కొండ నియోజకవర్గం పరిధిలోని బడాభీంగల్, చేంగల్ ప్రభుత్వ పాఠశాలల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు బుధవారం పరిశీలించారు. పోలింగ్ స్టేషన్లలో వసతులను తనిఖీ చేశారు. ర్యాంప్, టాయిలెట్స్, విద్యుత్ సరఫరా, నీటి వసతి, వీల్ చైర్స్ ఇత్యాది సదుపాయాలను పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల వద్ద అమర్చిన సి.సి కెమెరాలను, మోడల్ పోలింగ్ కేంద్రాల వద్ద చేసిన ప్రత్యేక ఏర్పాట్లను కలెక్టర్ గమనించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఎలాంటి అవాంతరాలు లేకుండా సాఫీగా పోలింగ్ ప్రక్రియ పూర్తయ్యేలా కట్టుదిట్టంగా వ్యవహరించాలని అధికారులను ఆదేశించారు.

ఓటింగ్ శాంతియుతంగా

జరిగేలా చర్యలు చేపట్టాం

● ఎన్నికల అధికారి బోధన్ ఆర్డీవో రాజా గౌడ్

నవతెలంగాణ-బోధన్

బోధన్ నియోజకవర్గంలో గురువారం నాడు జరిగే పోలింగ్ ప్రశాంతంగా నిర్వహించడానికి అవసరమైన ఏర్పాట్లు, బందోబస్తు చేపట్టినట్టు ఎన్నికల రిటర్నింగ్ అధికారి, బోధన్ ఆర్డీవో రాజా గౌడ్ తెలిపారు. బుధవారం బోధన్ పట్టణంలోని విజయమేరి హైస్కూల్ వద్ద ఏర్పాటుచేసిన ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రం వద్ద ఆయన విలేకరులతో మాట్లాడారు. నియోజకవర్గంలో ని 246 పోలీంగ్ స్టేషన్లలో ప్రతి పోలీస్ స్టేషన్‌కు ఒక పిఓ, ఏపిఓ, ఇద్దరు ఓపిఓలు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్, వెబ్ కాస్టింగ్ సిబ్బంది, వీడియో గ్రాఫర్, మైక్రో అబ్జర్వర్ లను నియమించడం జరిగిందన్నారు. ఎన్నికల నిబంధన ప్రకారం వారికి ఈవీఎంలు, ఇతర సామాగ్రి అందించి వారు విధులు నిర్వహించవలసిన ప్రాంతానికి వాహనాలలో పంపామని చెప్పారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా భద్రత చర్యలు చేపట్టినట్లు తెలిపారు. అలాగే పోలింగ్ స్టేషన్లో ఎన్నికల సిబ్బందికి కావాల్సిన సౌకర్యాలు ఏర్పాటు చేశామన్నారు. ఉదయం ఏడు గంటల నుంచి 5 గంటల వరకు జరిగే పోలింగ్‌ను ప్రశాంతంగా జరిగేలా ప్రజలు సహకరించాలని సూచించారు. పోలీస్ కేంద్రాల్లో ఐడి కార్డు అనుమతి ఉన్న ఎన్నికల సిబ్బందికి మాత్రమే అనుమతిస్తామని పేర్కొన్నారు.



సిబ్బందికి ఎన్నికల సామాగ్రిని అందిస్తున్న ఆర్డీఓ రాజాగౌడ్

ఓటర్లకు తాయిలాలు

అందజేత

మద్యం, . మేక, కోడి మాంసం చీరలు పంపిణీ

నవతెలంగాణ-మాక్లూర్

ఓటర్లను మభ్య పెట్టదానికి నాయకులు పలు విధాలుగా ప్రయత్నాలు చేస్తున్నారు. ఆర్మూర్ నియోజక వర్గంలో వివిధ పార్టీల అధ్వర్యం లో ఎమ్మెల్యే గెలుపు కోసం ఓటర్లను మభ్య పెట్టడానికి మద్యం, చీరలు, మాంసం తాయిలాలు అందజేస్తున్నారు. వీటితో పాటు రూ. వెయ్యి నుంచి రూ. మూడు వేల వరకు ఓటర్‌కు అందజేస్తున్నారు. ఎన్నికల అధికారులు ఎక్కడ కూడా పట్టుకున్న దాఖలాలు లేవు. తగిన చర్యలు తీసుకోవాలని ఎన్నికల అధికారులను స్థానికులు కోరుతున్నారు.

సంక్షేమ పథకాలే బాజిరెడ్డి గెలుపునకు నాంది

● ఐడిసిఎంఎస్ చైర్మన్, ఎంపీపీ

నవతెలంగాణ-డిచ్‌పల్లి

బీఆర్ఎస్ ప్రభుత్వం గడిచిన పదేళ్లలో చేసిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలే మూడవసారి బీఆర్ఎస్ పార్టీని గెలిపిస్తాయని నిజామాబాద్ రూరల్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ గెలుపునకు నాంది అని ఐడిసిఎంఎస్ చైర్మన్ సాంబార్ మోహన్, ఎంపీపీ బాదవత్ రమేష్ నాయక్, జడ్పీ టీసి సుమన రవిరెడ్డి, దాసరి ఇందిరా లక్ష్మీ నర్సయ్య, డిచ్ పల్లి, ఇందల్ వాయి బిఆర్ఎస్ మండలల అధ్యక్షులు చింత శ్రీనివాస్ రెడ్డి, చిలువెరి దాస్,లోలం సత్యనారాయణ అన్నారు. బుధవారం డిచ్ పల్లి,ఇందల్ వాయి మండల కేంద్రంలలో వారు మాట్లాడుతూ గత పాలకులు 45 ఏళ్ల పాటు రాష్ట్రాన్ని పాలించారని, అప్పుడు జరగని అభివృద్ధి గడిచిన పదేళ్లలో ఎంతో జరిగిందని గుర్తు చేశారు. ఎన్నికల వేళ గ్రామాల్లోకి వచ్చి లెక్కకు మించిన హామీలను ఇచ్చి అమలు చేస్తామని ప్రచారం నిర్వహించిన కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు ప్రజలు నమ్మే స్థితిలో లేరని, వారికి ఓటు వేయరని స్పష్టం చేశారు. మూడవ సారి సిఎం కేసీఆర్, నిజామాబాద్ రూరల్‌లో బాజిరెడ్డి గోవర్ధన్ హ్యాట్రిక్ సాధించబోతు న్నారని, ఇదివరకే ప్రతిపక్ష పార్టీలు గుర్తించి ఓటమి చెందుతామన్న భయంతో బీఆర్ఎస్ పార్టీపై అసత్య ప్రచారాలు చేస్తున్నారని అన్నారు. తొమ్మిదేళ్ల పాటు అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజల ముంగిట్లోకి తెచ్చిన కేసీఆర్ మూడవసారి ముఖ్య మంత్రి కావలంటే రూరల్ నియోజకవర్గ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని వారు పిలుపునిచ్చారు. నేడు జరిగే పోలింగ్లో అన్ని వర్గాల ప్రజలు హాజరై కారు గుర్తుకు ఓటు వేసి బాజిరెడ్డి గోవర్ధన్‌ను గెలిపించుకోవాలని కోరారు. సమావేశంలో సీనియర్ నాయకులు దాసరి లక్ష్మీనర్సయ్య, శక్కరికొండ కృష్ణ, ఒడ్డెం నర్సయ్య, గజావడ జైపాల్, మోహన్రెడ్డి, దండుగుల సాయిలు, ఆమీర్, కృష్ణ, నయీం, అంజయ్య, రవికీరణ్, పద్మారావు, నల్లవెల్లి సాయిలుతదితరులున్నారు.

సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో బందోబస్తు

● పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్

నవతెలంగాణ-బోధన్

అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా పట్టణంలోని విజయ మేరి హైస్కూల్లో ఏర్పాటు చేసిన ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రాన్ని బుధవారం జిల్లా పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్ పరిశీలించారు. పోలింగ్ కేంద్రాలకు ఈవీఎంలతో తరలివెళ్తున్న ఎన్నికల సిబ్బంది వాహనాలను వాటి వివరాలను పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఏర్పాటు చేసిన పోలీస్ బందోబస్తు వివరాలను బోధన్ ఏసీపీ కిరణ్ కుమార్‌ను అడిగి తెలుసుకున్నారు. అలాగే సమస్యా త్మక పోలింగ్ కేంద్రాలుగా గుర్తించిన సెంటర్ల వద్ద ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జర బందోబస్తు నిర్వహించాలని సూచించారు. ఆయన వెంట ఏసిపి కిరణ్ కుమార్ ,పట్టణ సీఐ ప్రేమ్ కుమార్, ఎస్ఐలు ఉన్నారు.



[illegible] పరిశీలిస్తున్న కమిషనర్ కల్మేశ్వర్


కామారెడ్డిలో ఆదర్శ మహిళా పోలింగ్ కేంద్రం


కామారెడ్డిలో పోలింగ్ సామగ్రి కేటాయింపు



నిజామాబాద్‌లో మోడల్ పోలింగ్ స్టేషన్

పోలింగ్‌కు సర్వం సిద్ధం








కామారెడ్డి నుంచి తరలివెళ్తున్న సిబ్బంది


తరలి వెళ్తున్న సిబ్బంది






నిజామాబాద్‌లో సిబ్బందికి ఎన్నికల సామగ్రి అందజేస్తున్న అధికారులు



పోలీస్ అధికారులతో మాట్లాడుతున్న నిజామాబాద్ కలెక్టర్

శబరిమల తరలిన అయ్యప్పస్వాములు

నవతెలంగాణ-ఆర్మూర్

మండలంలోని అంకాపూర్ గ్రామానికి చెందిన అయ్యప్ప మాలధారులు బుధవారం మండల దీక్ష పూర్తి చేసుకొని శబరిమల బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా గురు స్వామి నాగేష్ శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేసి ఇరుముడి కట్టుకొని బయలుదేరారు. కార్యక్రమంలో గ్రామానికి చెందిన పలువురు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

కాలనీలను పరిశీలించిన ఎమ్మెల్యే



కాలనీలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే బిగాల గణేష్

నవతెలంగాణ-కంఠేశ్వర్

మంగళవారం రాత్రి ఈదురు గాలులతో కురిసిన వర్షానికి అసద్ బాబానగర్, ఇబ్రహీం నగర్‌లో కూలిన ఇండ్లను బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గణేష్ బిగాల బుధవారం పరిశీలించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ప్రభాకర్ రెడ్డి, దండు శేఖర్, సూదం రవి చందర్, సత్య ప్రకాష్, ఆకుల శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

మండలంలో 34 పోలింగ్ కేంద్రాలు

నవతెలంగాణ-రెంజల్

బోధన్ నియోజకవర్గం రెంజల్ మండలంలో 34 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. రెంజల్ మండలంలోని 11 గ్రామ పంచాయతీల పరిధిలో 28800 ఓటర్స్ తమఓటు హక్కును సద్వినియోగం చేసుకోనున్నారు. దీంట్లో 13,878 మంది పురుషులు, 14,922మంది మహిళలు ఉన్నారు. ప్రశాంత వాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని అధికారులు కోరుతున్నారు.

పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ఎన్నికల అబ్జర్వర్

నవతెలంగాణ-రెంజల్

మండలంలోని పలు పోలింగ్ కేంద్రాలను ఎన్నికల అబ్జర్వర్ తానియాసింగ్ బుధవారం పరిశీలించారు. మండలంలోని నీలా పాఠశాలలోని పోలింగ్ కేంద్రాలను పరిశీలించి సౌకర్యాలను కల్పించాలన్నారు. ఓటర్లకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని ఆమె సిబ్బందిని ఆదేశించారు.

రాష్ట్ర స్థాయికి ఎంపిక



నవతెలంగాణ-ముప్కాల్

ముప్కాల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఎనిమిదోవ తరగతి చదువుతున్న విద్యార్థిని సీహెచ్ వర్ష రాష్ట్ర స్థాయి అండర్-14 ఖోఖో పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యా యులు యం.గంగారాం బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డిసెంబర్ 6,7,8 తేదీలలో కొమరం భీమ్ జిల్లా ఆసిఫాబాద్ పట్టణంలో జరిగే పోటీలలో పాల్గొనబోతున్నట్లు పేర్కొన్నారు. ఉపాధ్యాయు లు ఎంపికైన విద్యార్థినిని అభినందించారు. కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్ కె. ప్రసాద్, ఎస్ఎంసీ చైర్మెన్ శ్రీమాన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఎన్నికలపై పిల్లలకు అవగాహన

నవతెలంగాణ-ఆర్మూర్

అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా పిల్లలకు ఎన్నికల గురించి బుధవారం పట్టణంలో జెంటిల్ కిడ్స్ పాఠశాలలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా కరస్పాండెంట్ గుజరాతి ప్రకాష్ మాట్లాడుతూ ఓటు విలువను తెలియజేశారు ఓటు బలమైన ఆయుధమని, దానిని సరైన విధంగా వినియోగించాలని సూచించారు. పిల్లల ద్వారా బ్యాలెట్ బాక్స్‌లో ఓటు వేయించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉత్సాహంతో పాల్గొన్నారు.



సాయం లేదు.. వృత్తికి ఆదరణలేదు

- తీవ్ర ఇబ్బందుల్లో విశ్వ బ్రాహ్మణులు
- నాయకులే సమస్యలు తీర్చాలి

నవతెలంగాణ-ఆర్మూర్

విశ్వ బ్రాహ్మణులు నేడు ఆర్థిక, రాజకీయం, సామాజిక, రంగాల్లో ఎంతో వెనుకబడ్డారు. మానవుని దైనందిన జీవితంలో ఉపయోగించే అనేక వస్తువులను తయారు చేసేది విశ్వబ్రాహ్మణులే.. కాకతీయ విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య జయశంకర్ సార్‌ను నూతన గురువుగా భావించి, ఉద్యమంలో తెలంగాణ సిద్ధాంతకర్తగా తెలంగాణలోనే కాకుండా యావత్ భారతదేశంలో జాతికి రూపురేఖలు తెచ్చిన మహానుభావులుగా పేరొందాడు. తెలంగాణలో మొట్టమొదటి అమరుడైన శ్రీకాంత్ చారి విశ్వ బ్రాహ్మణుడు.

ఐదు కులాలు ఒకటే..

విశ్వ బ్రాహ్మణుల్లో ఐదు కులాలు కలిపి ఉంటాయి. మనో బ్రహ్మ, మయ బ్రహ్మ, శిల్పి బ్రహ్మ, త్రష్ట బ్రహ్మ, విశ్వజ్ఞ బ్రహ్మ అనగా గ్రామీణ వాడుక భాషలో స్వర్ణకారులు బంగారు ఆభరణాలు చేసేవారు. కాశి అనగా శిల్పం చెక్కేవారు, వడ్రంగి కర్ర కార్పెంటర్ పని చేసేవారు, కంచరి బిందెలు తయారు చేసేవారు, కమ్మరి నాగలి, కర్రు లు గుడ్డలు కొడవళ్ళు ఇరుసులు చేసేవారు, వీరిని విశ్వ బ్రాహ్మణులుగా పిలుస్తారు. వివాహ శుభకార్యాలకు ఐదు కులాలవారు కలిపి సంబంధాలు కుదుర్చుకుంటారు.

తీవ్ర ఇబ్బందుల్లో..

1998 సంవత్సరం కేంద్ర ప్రభుత్వం బంగారు నిలువలపై ఆంక్షలు ఎత్తివేయడం సరళీకరణ ఆర్థిక విధానాల అమలు దరిమిలా గోల్డ్ కంట్రోల్ యాక్ట్ రద్దు తర్వాత బంగారం దిగుమతి విక్రయాలపై ఆంక్షలు లేకుండా పోయాయి. విదేశాల నుంచి పెద్ద మొత్తంలో బంగారు దిగుమతి అవుతుంది. కోయంబత్తూర్, ముంబై, చెన్నై, అమృత్‌సర్, హైదరాబాద్ కేంద్రాలుగా తయారైన రెడీమేడ్ బంగారు ఆభరణాలు పల్లె పల్లెకు సరఫరా అవుతున్నవి. రెడీమేడ్ మంగళ సూత్రాలను వినియోగిస్తున్నారు. ప్రభుత్వ నిరాధారణ ఆధునిక యంత్రాల ప్రవేశం బంగారం వ్యాపారంపై నియంత్రణ లేకపోవడం బంగారం మార్కెట్లోకి మల్టీ మిలియన్లు ప్రవేశించడంతో స్వర్ణకారుల బతుకు భారమైంది. ఈ నేపథ్యంలో స్వర్ణాకారులు గ్రామీణ ప్రాంతాలలో ఉపాధి లేక దుర్భర జీవనం గడుపుతున్నారు. కమ్మరి, వడ్రంగి వృత్తుల వారి పరిస్థితి కూడా అద్వానంగా ఉంది. వీరు తమ వృత్తుల ఆదరణ కోల్పోయి అసంఘటిత రంగంలో కార్మికులుగా మిగిలారే తప్ప ప్రభుత్వ పరంగా ఎలాంటి సహాయానికి నోచుకోవడం లేదు. ఏరాయి అయినా అపురూపమైన శిల్పంగా మల్చగల శిల్పులు ప్రభుత్వ ఆదరణ లేక దరిద్రం అనుభవిస్తున్నారు. ప్లాస్టిక్ బిందెలు, స్టీలు వస్తువులు బకెట్లు మార్కెట్లోకి రావడంతో కంచరి పనివారికి కూడా నేడు పని లేకుండా పోతుంది. కడుపు నింపుకోవడానికి కూలి పనులు చేస్తున్నారు. గతంలో చేతి వృత్తుల వారు ఉపయోగించే పరికరాలు నేడు అంతరించాయి. అధిక ధరలతో కలిగిన ఆధునిక పరికరాలు రావడంతో గ్రామాల్లోని విశ్వబ్రాహ్మణులు కొనలేక తమ పనులు కొనసాగించలేక పోతున్నారు.

ఆర్మూర్ పట్టణంలోనే సుమారు 100-150 షాప్‌లు

పెర్కిట్, మామిడిపల్లి కాకుండా కేవలం ఆర్మూర్ పట్టణలు సుమారు 100-150, వర్క్ షాప్‌లు ఉంటాయి.

గెలుపొందిన వారైనా ఆదుకోవాలి



తెలంగాణ ప్రభుత్వం కుల వృత్తుల సంక్షేమానికై కృషి చేయాలి. నేడు గ్రామాల్లో పనులు లేక ఎందరో వృత్తిదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ ఎన్నికల్లో గెలిచిన వారు క్షేత్రస్థాయిలో విశ్వబ్రాహ్మణుల సమస్యలను తెలుసుకొని ఆదుకోవాలి.

ఎస్. సాగర్, వడ్రంగి వృత్తిదారుడు, మామిడిపల్లి

సంక్షేమ ఫలాలు అందడం లేదు



నేడు మారుమూల గ్రామాల్లో కులవృత్తిదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రెడీమెడ్ రాకతో పనులు లేకుండా పోతున్నాయి. సంక్షేమ ఫలాలు ఇస్తున్నాం అంటున్న క్షేత్ర స్థాయిలో అందడం లేదు.

సుంకం భూషణ్, స్వర్ణకారుడు, ఆర్మూర్.

ఎమ్మెల్యే జీవన్ రెడ్డిపై చర్యలు తీసుకోవాలి

- సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ

నవతెలంగాణ-మాక్లూర్



మాట్లాడుతున్న సీపీఐ (ఎంఎల్) నాయకులు

ఆర్మూర్ ఎమ్మెల్యే జీవన్ రెడ్డిపై చర్యలు తీసుకోవాలని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు వేల్పూరు భూమయ్య ఎన్నికల కమిషన్‌ను కోరారు. బుధవారం మండలంలోని బోర్గం(కే) గ్రామంలో పత్రిక సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికలు జరుగుతున్న సందర్భంలో ఎన్నికల కోడ్ అమల్లో ఉందని, దానికి కుల సంఘాల భవన నిర్మాణాలకు డబ్బులు ఇస్తూ ఎన్నికల్లో లబ్ధి పొందడానికి ప్రయతిస్తూ ప్రజల మధ్య చిచ్చు పెడుతున్న ఆర్మూర్ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డిపై ఎన్నికల కమిషన్ తక్షణమే తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బోర్గం గ్రామంలోని దేశెట్టి సాయిరాంకు సంబంధించిన సర్వే నంబర్ 413 / ఆ లోగల భూమిలో కొంతమంది వ్యక్తులను ఉసిగొలిపి అక్రమంగా, దౌర్జన్యంగా సంఘాల పేరుతో నిర్మాణం చేపట్టమని ప్రోత్సహించారని విమర్శించారు. ఒకవేళ కుల సంఘాలకు నిర్మాణం చేయదలుచుకుంటే నీవు వందలాది ఎకరాల్లో వెంచర్లు చేసిన దాంట్లో వారికి ఇవ్వాలని, తప్ప ప్రైవేటు, పట్టా భూముల్లో ఇట్లాంటి అక్రమ నిర్మాణాలకు పాల్పడమని ప్రోత్సహించడం తగదని అన్నారు. అక్రమంగా గెలుపొందేందుకు ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తూ ప్రజల మధ్య విభేదాలు సృష్టిస్తూ గ్రామంలో ఓటర్లను గందరగోల పరుస్తున్న ఆర్మూర్ ఎమ్మెల్యే ఆశన్న గారి జీవన్ రెడ్డి పై చట్టరిత్యా చర్యలు తీసుకోవాలని ఎన్నికల కమిషన్‌ను కోరారు. సమావేశంలో స్థానిక నాయకులు దేషెట్టి సాయిరెడ్డి, కృష్ణ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

సాటాపూర్‌లో కుక్కల సైరవిహారం

- చిన్నారులపై దాడి

నవతెలంగాణ-రెంజల్



మండలంలోని సాటాపూర్ గ్రామంలో కుక్కలు సైర విహారం చేస్తూ ప్రజలను భయంభ్రాంతులకు గురిచేస్తున్నాయని స్థానిక ప్రజల ఆరోపిస్తున్నారు. ముగ్గురు చిన్నారులపై దాడి చేయడంతో వారిని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చికిత్సలు చేయించినట్లు వారు పేర్కొన్నారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి గ్రామంలో శునకాలను నివారించాలని వారు కోరుతున్నారు.

పోలింగ్‌కు సర్వం సిద్ధం

నవతెలంగాణ-డిచ్‌పల్లి

నేడు జరుగనున్న ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు నిజామాబాద్ రూరల్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి రాజేంద్ర కుమార్ తెలిపారు. రూరల్ నియోజకవర్గంలోని ఏడు మండలాల్లో 2 లక్షల 53 వేల 233 మంది తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారన్నారు. ఇందుకు గాను నియోజకవర్గంలోని ఏడు మండలాలకు 293 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఎన్నికల సామాగ్రిని బుధవారం ఎన్నికల సిబ్బందికి అందజేసి ప్రత్యేక బస్సుల్లో ఆయా పోలింగ్ కేంద్రాలకు తరలించినట్లు వివరించారు. నిజామాబాద్ రూరల్ మండలంలో 47 పోలింగ్ కేంద్రాల్లో 19,991 మంది పురుషులు, 21,975 మంది మహిళలు, ఇద్దరు టార్ జెండర్లు, మోపాల్ మండలంలో 48 పోలింగ్ కేంద్రాల్లో 17,600 పురుషులు, 20,144 మహిళలు, డిచ్ పల్లి మండలంలో 49 పోలింగ్ కేంద్రాల్లో 21,201 పురుషులు, 24,363 మహిళలు ఒక టాస్ జెండర్, ఇందల్ వాయి మండలం లో 39పోలింగ్ స్టేషన్లలో 13,897 పురుషులు, 15,970 మహిళలు ఇద్దరు టాస్ జెండర్, జక్రాన్ పల్లి మండలంలో 37 పోలింగ్ స్టేషన్లలో 15,744 పురుషులు, 18,252 మంది మహిళలు, ధర్పల్లి మండలంలో 35 పోలింగ్ స్టేషన్లలో 14,653 మంది పురుషులు, 16,716 మహిళలు, సిరికొండ మండలంలో 43 పోలింగ్ స్టేషన్లలో 15,551 మంది పురుషులు, 17,191 మహిళలు ఓటు హక్కును కలిగి ఉన్నారు. మొత్తం 293 పోలింగ్ స్టేషన్ల పరిధిలో పురుషులు 1,18, 627, మహిళలు 1,34,601 మంది తమ ఓటుహక్కును వినియోగించు కోనున్నారు. రూరల్ నియోజకవర్గంలో పురుషుల కంటే మహిళ ఓటర్లు 15 వేల 974 మంది అధికంగా ఉండటం విశేషం.

10వేల ఆర్థిక సహాయం అందజేత

నవతెలంగాణ-డిచ్‌పల్లి

నిజామాబాద్ మండలంలోని గుండారం గ్రామంలో సత్యం కాశీరాం ముదిరాజ్ అనే వ్యక్తి గుండెపోటుతో మంగళవారం మృతి చెందారు. ఈ విషయాన్ని ధర్పల్లి మాజీ ఎంపీపీ, తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఇమ్మడి గోపికి తెలుపాగా వెంటనే స్పందించి బాధిత కుటుంబానికి తనవంతు ఆర్థిక సహాయంగా అంత్యక్రియల ఖర్చుల కోసం పదివేల రూపాయలను కుటుంబ సభ్యులకు బుధవారం అందజేశారు. కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం సభ్యులు పాల్గొన్నారు.



ఆర్థిక సాయం అందజేస్తున్న ఇమ్మడి గోపి










భారీ వర్షం.. అస్తవ్యస్తం





విరిగిపడ్డ చెట్ల కొమ్మలు




నవతెలంగాణ-కంఠేశ్వర్

భారీగా మద్యం డంపింగ్

- కుల సంఘాల భవనాల్లో ఉన్నట్లు సమాచారం

నవతెలంగాణ-కంఠేశ్వర్

ఎన్నికల నేపథ్యంలో ఆయా పార్టీల అభ్యర్థులు భారీగా మద్యాన్ని కుల సంఘాల భవనాలలో డంపింగ్ చేసి, ఆయా కాలనీలలో బుధవారం ఉదయం నుంచే పంచడం మొదలుపెట్టినట్టు సమాచారం. పోలీసులు ఎంత నిఘా పెట్టినా డంపింగ్ చేసిన మద్యాన్ని అక్రమంగా ఇంటింటికి తరలిస్తున్నట్లు సమాచారం. అన్ని రకాల మద్యాన్ని ఉంచారు. మగవారికి మద్యం పంచుతూ మహిళలకు డబ్బులు ఇస్తూ ఎన్నికల్లో ఓట్లను వేసేందుకు విస్తృత ప్రయత్నాలు పార్టీలు చేస్తున్నాయి. కానీ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ప్రజలు నిజాయితీగా ఓటు వేయాలని చూస్తే ప్రలోభాలకు గురి చేస్తున్నారని నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రజలు అంటున్నారు. ఎన్నికల కమిషన్ విధించిన నియమ నిబంధనలను తూచా తప్పకుండా ప్రతి ఒక్కరు పాటించాల్సిన అవసరం ఎంతైనా ఉందని కానీ ఎన్నికల నేపథ్యంలో ఎవరు పాటించలేక పోతున్నారని తెలుస్తోంది.



'చేతి'లోకి మైనార్టీలు

- బోధన్ లో రేసు పెంచిన కాంగ్రెస్
- కలిసి రానున్న మౌత్ టాక్
- బీఆర్ఎస్ శ్రేణుల్లో అలజడి
- ఉత్సాహంలో కాంగ్రెస్ శ్రేణులు
- నిలుపుకునేందుకు బీఆర్ఎస్ ప్రయత్నం

నవతెలంగాణ-నవీపేట్

బోధన్ లో రోజురోజుకు కాంగ్రెస్ పార్టీ చేరికలతో పాటు గెలుస్తుందన్న మౌత్ టాక్ పెరగడంతో కాంగ్రెస్ శ్రేణుల్లో ఉత్సాహం నెలకొంది. బోధన్ బీఆర్ఎస్ అభ్యర్థి షకీల్ కు మైనార్టీ వర్గం మద్దతు పుష్కలంగా ఉంటుందన్న ఊహాగానాలకు ఎంఐఎం కౌన్సిలర్ల తిరుగుబాటుతో పాటు శరత్ రెడ్డికి మైనార్టీ నాయకులనుండి మద్దతు పెరగడంతో కాంగ్రెస్ బలపడింది. ముఖ్యంగా బోధన్ టౌన్ తో పాటు రెంజల్ నవీపేట్ మండలాల్లో ముస్లిం మైనార్టీల ఓటు బ్యాంకు పెద్ద మొత్తంలో ఉండడంతో గత ఎన్నికల్లో విజయం సాధించగలిగారు. కానీ షకీల్ తిరుగుబాటు దారులంతా కాంగ్రెస్ కు మద్దతు తెలపడంతో బోధన్లో బీఆర్ఎస్ బలహీనపడింది. రాష్ట్రంలో కాంగ్రెస్ వేవ్ రావడం అధికార పార్టీ వ్యతిరేకత, మెజార్టీ ప్రజలు మార్పును కోరుకుంటుండడంతో కాంగ్రెస్ పార్టీకి అనుకూల పరిస్థితులు నెలకొన్నాయి. ముఖ్యంగా గత రెండు పర్యాయాలు ఎమ్మెల్యేగా చేసిన షకీల్ అమీర్ కొన్ని గ్రామాలకు ఇప్పటికీ వెళ్లకపోవడం, అందుబాటులో ఉండడనే విమర్శలు రావడంతో బీఆర్ఎస్ శ్రేణుల్లో కొంత అసంతృప్తి నెలకొంది. అయినప్పటికీ ఏదో రకంగా గెలుస్తామన్న ధీమా వ్యక్తం చేస్తున్నారు. బిజెపి పార్టీ అభ్యర్థి మోహన్ రెడ్డి అధికార వైఫల్యాలను అన్ని



వర్గాలలోకి తీసుకుపోవడంలో సఫలీకృతమయ్యారు. గత ఎన్నికల కంటే బిజెపికి ఓట్ల శాతం గణనీయంగా పెరగనుంది. కానీ చివరి దశలో మార్పు సంభవిస్తే అది కూడా కాంగ్రెస్ కు లాభం కావచ్చు అన్న ఊహాగానాలు వినిపిస్తున్నాయి. గతంలో భారీ నీటిపారుదల శాఖ మంత్రిగా రైతులకు చేసిన అభివృద్ధితో పాటు రెండుసార్లు ఓడిపోయిన సానుభూతి, ఈసారి పోటీలో చివరిసారి కావడంతో కచ్చితంగా గెలవాలన్న జోసితో తన అనుచర వర్గం పనిచేస్తుండడం కలిసి వచ్చే అంశం. దాంతోపాటు మైనార్టీలు, సెటిలర్లు, నిరుద్యోగులు, ఉద్యోగస్తులు సైతం కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా ఉన్నారన్న మౌత్ టాక్ తో కాంగ్రెస్ శ్రేణుల్లో గెలుపు ధీమా కనిపిస్తుంది. గురువారం జరిగే ఎన్నికలు అంతా అనుకూలంగా జరిగితే 3వ తేదీ విజయం ఖాయమని పరిశీలకులు అంటున్నారు.

జుక్కల్ ఓటు ఎటో..

నవతెలంగాణ-మద్నూర్

జుక్కల్ ఎస్సీ రిజర్వుడు నియోజకవర్గానికి జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికల్లో 2009, 2014, 2018, ఇలా మూడుసార్లు జరిగిన హ్యాట్రిక్ వీరునిగా హనుమంతు షిండే ముచ్చటగా మూడుసార్లు భారీ మెజార్టీతో గెలుపొందారు. 2023లో జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజల తీర్పు ఎలా ఉంటుందో జుక్కల్ నియోజకవర్గంలో ఉత్కంఠ నెలకొంది. ఎందుకంటే గడిచిన మూడుసార్లు ఎన్నికల్లో హనుమంత సిండే సౌదాగర్ గంగారాం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పైన భారీ మెజార్టీతో గెలుపొందారు. ఈసారి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గంగారామును పక్కనపెట్టి కొత్త అభ్యర్థి తోట లక్ష్మీ కాంత్ రావును జుక్కల్ అసెంబ్లీ బరిలో దించారు. ప్రస్తుతం ఎన్నికల ప్రచారాలు ముగిశాయి. ఈ నెల 30న పోలింగ్ జరగనుంది. పోటీలో బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి హనుమంతు షిండే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా తోట లక్ష్మీకాంతరావు బిజెపి అభ్యర్థిగా కుమారి అరుణా తార మూడు పార్టీల అభ్యర్థులు నేనంటే నేనే గెలుస్తానంటూ ధీమాలో ఉన్నారు. ఈ ముగ్గురు అభ్యర్థులు కూడా గెలుపు కోసం ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నారు. పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం మూడు పార్టీల నాయకులు కసరత్తులు ముమ్మరం చేశారు.



ఈసారి జరుగుతున్న ఎన్నికల్లో ఈ ముగ్గురిలో ఎవరు గెలుస్తారనే దానిపై ఉత్కంఠ నెలకొంది. 2009లో 34,124 ఓట్ల మెజారిటీ, 2014లో 35,507 ఓట్ల మెజారిటీ, 2018లో 35,625 ఓట్ల మెజారిటీతో షిండే గెలుపొందారు. ఈసారి ఓటర్ల నాడిపై ఉత్కంఠ నెలకొంది. ప్రజలు ఎవరి వైపు మొగ్గు చూపుతారన్నది గురువారం జరిగే ఎన్నికల పోలింగ్లో ఏ బటన్ నొక్కుతారో డిసెంబర్ 3న తేలనుంది.

ఎన్నికల అధికారులకు

1న ప్రత్యేక సాధారణ సెలవు

- ఉత్తర్వులు జారీ చేసిన జిల్లా ఎన్నికల అధికారి జితేష్ వి పాటిల్

నవతెలంగాణ-కామారెడ్డి

నేడు జరిగే రాష్ట్ర శాసనసభ ఎన్నికల సందర్భంగా పోలింగ్ విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి డిసెంబర్ 1న ప్రత్యేక సాధారణ సెలవు ప్రకటిస్తూ జిల్లా ఎన్నికల అధికారి జితేష్ వి పాటిల్ బుధవారం ఉత్తర్వులు జారీచేశారు. ఈ నెల 29, 30న ప్రిసైడింగ్ అధికారు లు సహాయ



ప్రిసైడింగ్, అధికారులు, ఇతర పోలింగ్ అధికారులుగా పోలింగ్ విధులు నిర్వ హిస్తున్న రాష్ట్ర కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు డిసెంబర్ 1 న ప్రత్యేక సాధారణ సెలవు దినంగా ప్రకటిస్తూ మంగళవారం ఉత్తర్వులు జారీచేశారు.

పోలింగ్‌కు సర్వం సిద్ధం



రికార్డులను పరిశీలిస్తున్న అధికారులు

నవతెలంగాణ-ఆర్మూర్

అసెంబ్లీ ఎన్నికల పోలింగ్‌కు సర్వం సిద్ధం చేసినట్టు ఎన్నికల రిటర్నింగ్ అధికారి వినోద్ కుమార్ బుధవారం తెలిపారు. నియోజకవర్గంలో మొత్తం పోలింగ్ కేంద్రాలు 111, మొత్తం పోలింగ్ బూత్‌లు 217 ఉన్నట్లు తెలిపారు. నియోజకవర్గంలో మొత్తం 2,10,217 ఓటర్లు ఉండగా ఇందులో పురుషులు 98,724 మహిళలు 1,11,937 ఉన్నారని, నియోజకవర్గంలోని ఆలూర్‌లో 110, ఆర్మూర్‌లో 63, డొంకేశ్వర్ లో 128, నందిపేటలో 165, గొట్టిముక్కల లో186 మహిళ పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్టు తెలిపారు. వికలాంగుల కోసం ప్రత్యేకంగా 71 కేంద్రాలు, నియోజకవర్గంలోని మాణిక్ బండార్ 203, నందిపేట్ 161, డొంకేశ్వర్ 161, ఆలూర్ 94, అంకాపూర్ 44 ఆదర్శ కేంద్రాలు ఏర్పాటు చేసినట్టు తెలిపారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు 59గా గుర్తించినట్లు, 1082 మంది ఎన్నికల సిబ్బంది ఉన్నట్లు, నియోజకవర్గ యందు 13 మంది అభ్యర్థులు బరిలో ఉన్నట్లు తెలిపారు.

చిన్నచూపు చూస్తున్నారు



మాట్లాడుతున్న గంగాధర్

నవతెలంగాణ-మద్నూర్

జుక్కల్ నియోజకవర్గం వ్యవసాయ శాఖ ఆత్మ కమిటీ చైర్మన్ కొండ గంగాధర్ బి ఆర్ ఎస్ పార్టీకి రాజీనామా కాంగ్రెస్ పార్టీలో చేరినట్టు ప్రకటించారు. ఆయన దగ్గర బంధువు చుట్టం రీతిలో ఇంటికి వస్తే బీఆర్ఎస్ పార్టీ నాయకులు గొడవకు దిగడంతో మనస్తాపానికి గురై ఆ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్‌లో చేరినట్లు తెలిపారు. బుధవారం విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. బీఆర్ఎస్ పార్టీలో సంవత్సరాల కొద్దీ పని చేసినప్పటికీ పార్టీ తనకు ఒక పదవి ఇచ్చినట్టు ఇచ్చి విలువ లేకుండా చిన్నచూపుగానే చూస్తూ వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంటికి చుట్టం వస్తే బిఆర్ఎస్ పార్టీ నాయకులు అనుమానం వ్యక్తం చేస్తూ తన చుట్టాల ఇంటికి పోవద్దంటూ గొడవ చేయడం సమంజసం కాదని చుట్టాలు ఇంటికి వస్తే నమ్మలేని పార్టీలో ఉండడం ఎందుకని బిఆర్ఎస్ పార్టీని వదిలి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు ప్రకటించారు. కాంగ్రెస్ పార్టీ పెద్ద తడగూర్ గ్రామ ముఖ్య నాయకులు కొండ రాజు, ఈరన్న తదితరుల ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరినట్టు తెలిపారు.

నిష్పక్షపాతంగా, స్వేచ్ఛగా ఓటువేయాలి

- జిల్లా ఎన్నికల అధికారి జితేష్ వి పాటిల్

నవతెలంగాణ-కామారెడ్డి

నేడు జరిగే పోలింగ్‌కు ఓటర్లందరూ నిర్భయంగా, నిష్పక్షపాతంగా, స్వేచ్ఛగా ఓటువేయాలని ఓటర్లను ఎన్నికల అధికారి, కలెక్టర్ జితేశ్ వి పాటిల్ సూచించారు. ఓటు వేసేందుకు జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేసిందని తెలిపారు. ఓటరుగా నమోదయిన ప్రతి రోజు ఒక్కరు నైతిక బాధ్యతగా ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. ఓటు హక్కు ప్రాధాన్యతపై , విస్తృతంగా అవగాహనా కల్పించామని, ఓటర్ కార్డులు, స్లిప్పులు లేకపోయినా ఎన్నికల సంఘం గుర్తించిన 12 రకాల గుర్తింపు కార్డులలో ఏదో ఒక దానిని తీసుకువెళ్లి ఓటు వేయాలన్నారు. పోలింగ్ ఉదయం 7 గంటలకు ప్రారంభమై సాయంత్రం 5 గంటల వరకు కొనసాగుతుందని, నిర్ణీత సమయములో పోలింగ్ కేంద్రానికి చేరుకున్న అందరికి ఓటు వేసేందుకు అనుమతి ఇస్తామన్నారు. ఓటరు గుర్తింపు కార్డు నెంబరును టైపు చేసి 9211728082 కు ఎస్ఎంఎస్ ద్వారా కానీ, నిరంతరం పనే చేసే హెల్ప్ లైన్ 1950 నెంబరు ద్వారా కానీ, www.voters.eci.gov.in, www.ceotelangana.nic.in వెబ్‌సైట్ల ద్వారా ఆండ్రాయిడ్ ఫోన్ యూజర్లు గూగుల్ ప్లే స్టోర్ నుంచి, ఐవోఎస్ వినియోగదారులు



మాట్లాడుతున్న కలెక్టర్ జితేష్ వి పాటిల్


యాప్ స్టోర్ నుంచి ఓటరు హెల్ప్ లైన్ యాప్ ను డౌన్లోడ్ చేసుకుని తమ పోలింగ్ కేంద్రం, బూత్ నెంబర్ తదితర వివరాలను తెలుసుకోవచ్చన్నారు. ఇప్పటికే ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు, ఓటింగ్ ప్రక్రియకు కావలసిన సామాగ్రిని పోలింగ్ కేంద్రాలకు తరలించామన్నారు.

ఓటర్లపై తిట్ల దండకం

- సోషల్ మీడియాలో మంత్రి సోదరుడి సెల్‌ఫోన్ సంభాషణ అంటూ వైరల్

నవతెలంగాణ-బాల్కొండ

నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి, రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి సోదరుడు అజయ్ రెడ్డి తిట్ల దండకం అంటూ సోషల్ మీడియాలో సెల్‌ఫోన్ సంభాషణ బుధవారం వైరల్‌గా మారింది. ఇప్పుడున్న పరిస్థితుల్లో ఎలక్షన్లను దష్టిలో ఉంచుకొని ప్రజలు డబ్బులను ఏ తరహాలో డిమాండ్ చేస్తున్నారో తెలిపేలా ఉన్న ఆ ఆడియోలో మంత్రి సోదరుడు ఓటర్లను పచ్చి బూతులు మాట్లాడిన వాయిస్ ఆ వీడియోలో వైరల్ అవుతుంది. ప్రజలు డబ్బులు పిండుతున్నారని, ఓట్లు కొనేందుకే ఇప్పటి వరకు రూ.18.5 కోట్లు ఖర్చు అయిందని ఆ ఆడియోలో ఉండటం గమనార్హం. ఈ సంభాషణ బాల్కొండ నియోజకవర్గ వ్యాప్తంగా సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి సోదరుడు ప్రజలను ఇంత చులకనగా మాట్లాడడం సరి కాదనే చర్చ బాల్కొండ సెగ్మెంట్‌లో జోరందుకుంది. వైరల్ అవుతున్న ఈ ఆడియో మంత్రి సోదరుడిది అని కొందరు అంటుండగా.. కాదు మంత్రి అనుచరుల మధ్య జరిగిన సంభాషణ అని మరికొందరు అంటున్నారు. జిల్లాలో వైరల్‌గా మారిన ఈ ఆడియోలో మాట్లాడింది ఎవరనేది క్లారిటీ లేనప్పటికీ మంత్రి సోదరుడి పేరు ప్రముఖంగా వినిపిస్తుండటం గమనార్హం. ఓడిపోతామనే నిరాశ తో కాంగ్రెస్ పార్టీ ఫేక్ వాయిస్ రికార్డింగ్‌తో ప్రచా రం చేస్తుందని బీఆర్ఎస్ నాయకులు మండిపడుతు న్నారు. ఇప్పుడే ఇన్ని కుట్రల కు పాల్పడుతున్న వీళ్ళు అధికారంలోకి వస్తే ఎలా ఉంటుందో బాల్కొండ ని



యోజకవర్గ ప్రజలు గమ నించాలని బీఆర్ఎస్ శ్రేణు లు సోషల్ మీడియాలో తిప్పికొడుతున్నారు.